క్షేత్రయ్యపదములు

సంపాదకులు

మంచాళ జగన్నాథరావు

ఆంధ్ర ప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రచురణ

అకాడమీ ప్రచురణ నం. 18
నవంబర్, 1973
ప్రతులు — 1000

వెల : రూ. 30/-

ప్రతులకు :
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ,
కళాభవన్, హైదరాబాద్-500004.

Printed at Natyakala Press, Khairatabad; Hyderabad-500004.

తొలి పలుకు

నృత్య, సంగీత, నాటకోత్సవాలను నిర్వహించటం, ఆయా కళలలో శిక్షణాలయాలకు సాంస్కృతికసంస్థలకు, నిస్సహాయ స్థితిలో గల వృద్ధ కళాకారులకు ఆర్థిక సహాయం చేయటం, మరుగున పడిపోతున్న మన సంప్రదాయ, జానపద కళారూపాల పునర్వికాసానికి కృషిచేయటం మున్నగు కార్యక్రమాలతోపాటు ఆయా రంగాలలో పరిశోధన చేయించి, గ్రంథాలు ప్రచురించే కార్యక్రమాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ చేపట్టింది. ఈ పథకం క్రింద సంస్కృతంలోని ప్రామాణిక సంగీత, నృత్య శాస్త్రగ్రంథాలను అనువదింపజేసి ప్రచురిస్తున్నాము. ఇంతవరకు 'సంగీత రత్నాకరం' మొదటి భాగము, 'నృత్త రత్నావళి', 'భావప్రకాశనము' ప్రచురించాము.

ప్రాచీన సంస్కృత గ్రంథాల అనువాదాలు చేపట్టటమేకాక తెలుగునాట సంగీత, నృత్య, నాటక కళా వికాసాలను తెలియపరిచే స్వతంత్ర గ్రంథాలను ప్రచురించాలని కూడా అకాడమీ సంకల్పించింది. మొదట నాటక కళాభివృద్ధికి దోహదకారులైన తెలుగు నాటకకర్తలను గురించి, నాటక కర్తలుగా చిలకమర్తి, తిరుపతి వెంకటకవులు, ధర్మవరం, కోలాచలం గురించిన గ్రంథాలను వెలువరించాము. ప్రసిద్ధులైన ఇతర నాటక కర్తలను గురించి, సంగీత నృత్య కళా కోవిదుల గురించి కూడా గ్రంథాలు ప్రచురించ తలపెట్టాము.

ఇంతేకాక ప్రస్తుతం ప్రతులు లభించని 'సంగీత సంప్రదాయ ప్రదర్శిని' వంటి అమూల్య గ్రంథాలను పునర్ముద్రించడానికి పూనుకొని, తొలిసంపుటమును ప్రచురించాము. మిగిలిన మూడు సంపుటాలు, ప్రథమాభ్యాస పుస్తకము త్వరలో వెలువరించగలమని ఆశిస్తున్నాము.

II

సుప్రసిద్ధ వాగ్గేయకారుల రచనలను వరుసగా ప్రచురించాలన్న పథకం క్రింద ప్రథమంగా 'క్షేత్రయ్య పదములు' వెలువరిస్తున్నాము. ఈగ్రంథ ప్రచురణకు క్షేత్రయ్య పదములను స్వరసహిత ముగ కూర్చి మాకు అందజేసిన శ్రీ మంచాళజగన్నాథరావుగారికి ధన్యవాదములు తెలియ పరుస్తున్నాము.

కె. ఆర్. పరమహంస
స్పెషల్ ఆఫీసర్
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ

ప్రశస్తి

ప్రాచీన కాలమునుండి అసంఖ్యాకములైన గేయ రూపములు ప్రచారంలో వున్నాయి. పురందరదాసులవారు వరవడి పెట్టిన దాసకూట రచనలలో పల్లవి, అనుపల్లవి, చరణం అనే మూడు నిర్దుష్టమయిన భాగాలు వుంటాయి. తరువాత వచ్చిన కీర్తనలకు, పదములకు స్వరూప స్వభావములలో యీ దాసకూట రచనలే మార్గదర్శకాలు అనడంలో సందేహం లేదు. పద రచనకు ప్రప్రథమముగా క్షేత్రజ్ఞులే పూనుకొన్నారని చెప్పవచ్చు.

క్షేత్రజ్ఞులు జీవించిన కాలము, ఆనాటి సామాజిక పరిస్థితులు మనకు తెలిసినప్పటికీ, వారిజన్మస్థలము, తల్లిదండ్రులు, విద్యాభ్యాసము మొదలగు విషయాలను గురించి మనకు ఇదమిత్థమని తెలియదనే చెప్పాలి. ఒక మహాభక్తునిగా 17 వ శతాబ్దంలో దక్కను ప్రాంతంలోని అనేక పుణ్యక్షేత్రాలను దర్శించారు క్షేత్రజ్ఞులు. ఆంధ్రదేశంలో మువ్వ అనే గ్రామంలో పుట్టి తంజావూరు, మధుర మొదలైన దక్షిణ ప్రాంతాలకు తరలి వెళ్ళివుంటారని చారిత్రక విషయాలనుబట్టి నిర్ణయించబడింది. వారిని సన్మానించడానికి మహారాజులు ఒకరితో ఒకరు పోటీపడ్డారు. వారు నాలుగు వేలకుపైగా పదాలు వ్రాశారు, అయితే వాటిలో పదపవంతు మాత్రమే మనకుదక్కాయి.

అలౌకిక శృంగార రసాన్ని కాల్పనిక భావవ్యక్తీకరణగా మాత్రమేకాక, వివిధభావ సౌందర్యములను, గుణస్వభావములను చక్కగా ప్రదర్శిస్తూ మానవరూపంలోవున్న వ్యక్తులమధ్య కలిగిన అనుభూతులుగా సునిశితములైన పదరచన కావించారు క్షేత్రజ్ఞులు. రసజ్ఞాన విద్యాపరిధిలో శృంగారరసము ప్రధాన కథావస్తువు. క్షేత్రజ్ఞుని పదములలో నాయకనాయకీ భావములను, వివిధ భావ అవస్థలను, రసములను చక్కగా వ్యక్త పరచు రచనలే అత్యధికముగానున్నవి. అనన్యసామాన్యములైన రసములను, సన్నివేశములను, భావములను ఔచిత్య విమర్శతో ప్రదర్శించుటలో క్షేత్రజ్ఞులు సిద్ధహస్తులు. అవస్థానభేదములను చక్కగా వర్ణించి, తమ రచనలలో

క్షేత్రజ్ఞులు తమ బహుముఖ ప్రతిభను మనకు అందజేశారు. భక్తి, శృంగార ప్రధానములైన వీరి పదములలో పల్లవి, అనుపల్లవి, చరణం అనే మూడు భాగాలు వుండి, అభినయానికి లక్ష్యములుగా అలరారుతున్నాయి. అంగన్యాస, కరన్యాస, ముఖభావ భంగిమలను నిదానముగా ప్రదర్శించుటకు అనువుగా యీ పదములను విలంబకాలములో గానము చేయుదురు. అందుచేత రసికులు పదముల లోని వివిధ భావములను చక్కగా ఆకళింపు చేసుకొని ఆనందించుటకు అవకాశము కలుగుతుంది. ప్రతిపదము యొక్క అర్థమును చక్కగా అవగాహన చేసుకున్నప్పుడే కదా ఆనందించునది ? ఈ పదముల పద్ధతి, యిందలి శాస్త్రవిషయములు సాంప్రదాయ సిద్ధములైనవి. ఈ పదములలోని అపూర్వరాగ భావసంచారములను, సాహిత్య భావములను క్లిష్టమైన లయను, కర్ణపరంపరంగా విని ఆకళించుకొని పాడవలసినదే గాని, తోచిన విధముగా కంఠస్థముచేసి పాడకూడదు.

మా గురువులు, గౌరవనీయులు మైసూరు వాస్తవ్యులు కీ. శే. బిడారం కృష్ణప్పగారు పదములు పాడుటలో వన్నెకెక్కిరి. నా మనసులో యిప్పటికీ ఆ మధురానుభూతులు మెదలుతూవుంటాయి. పదములు విలంబ కాలమున పాడుతూ ఒక్కొక్క మాట ఉచ్చరించుటలో నియమ బద్ధముగా రావలసిన చోటకాక, క్షణికం ముందుగాని వెనుక గాని కొంచెం దురితకాలంలో ఉచ్చరిస్తూండేవారు. యీ పద్ధతి ఇప్పుడు వినవచ్చుటలేదు. తాళము, లయ క్షుణ్ణముగా తెలిసిన రసజ్ఞులకు ఆ ఆనందానుభూతి అనిర్వచనీయము. పదములు పచ్చి శృంగార పూరితములు మాత్రము కావు. విమర్శనా జ్ఞానము గల విద్యావంతులకు యీ పదములు ఆధ్యాత్మికము. భక్తి పూరితము లయిన రచనలు భక్తి తత్వాన్ని ప్రచారం చెయ్యడానికి శబ్దాన్ని చక్కనిమార్గంగా వినియోగించారు.

క్షేత్రజ్ఞుల పదములను చక్కని ప్రాచీన సాంప్రదాయ పద్ధతిని స్వరతాళ వరుసలతో సంగీతాభిమానులకు అందించి ఉభయగాయన విద్వాంసులు శ్రీ మంచాళ జగన్నాధరావు గారు గొప్ప సంగీతసేవచేసి తమ జీవితధ్యేయాన్ని సాధించగలిగారు. ఘంటా, ఖండె, మంగళకైశికి, మారువ, సైంధవి, సింధూరతిలక మొదలగు అపూర్వ రాగాలలో వారు మనకు అందించిన పదములు యుక్తములైన రాగ లక్షణములను వివరించిన పద్ధతి, వారి అపార జ్ఞానము, సునిశిత విమర్శనాశక్తి, అన్నిటికన్న మిన్న అయిన వారి నిష్పాక్షికత మనకు వ్యక్తమవుతాయి. 'దసదప', 'సగమగస', మరియు సౌరాష్ట్ర రాగమంద్ర సంచారములు; కాపి, హిందోళ, శ్రీ, సురటి, శహాన, రాగముల సాంప్రదాయము నిర్వివాదాంశములు, సుబోధకములు. శ్రీ మంచాళవారి నిస్వార్థమైన యీ కానుకను ముందు తరముల వారు గౌరవింతురు గాక. ఈ చారిత్రాత్మక సందర్భమున ప్రశంసిస్తూ కొద్దిమాటలు వ్రాయడానికి నాకు దొరికిన యీ అవకాశాన్ని ఒక అపూర్వమైనదిగా భావిస్తున్నాను.

ఆర్. ఆర్. కేశవమూర్తి
చైర్మన్, కౌన్సిల్ ఆఫ్ ఎక్స్పర్ట్స్
కర్నాటక గానకళా పరిషత్, బెంగుళూరు

సాహిత్య ప్రశస్తి

ఏ వాఙ్మయమందైనను పద్యములకంటె పదములో గేయములో ముందవతరించునని విమర్శకుల తలంపు. ఆంధ్రమునఁగూడ నన్నయకు ముందును దరువాతను గొన్ని గేయములు రచింపఁ బడియుండును. కాని యవియేవియు నిప్పుడు లభించుటలేదు. మనకిప్పుడు లభించుచున్న గేయములలో తాళ్ళపాక అన్నమాచార్యులు రచించినవే ప్రాచీనములును ప్రసిద్ధములును, దక్షిణాంధ్ర యుగమునకు స్వర్ణయుగమని చెప్పఁదగినట్టిది. వేలకొలఁది పదములును కీర్తనలును రచించి యొకవంక గేయ వాఙ్మయమునకును వేఱొకవంక సంగీతకళకును అపారగౌరవ ప్రతిష్ఠలు కలిగించిన క్షేత్రయ్యయు త్యాగయ్యయు నీ యుగమున నవతరించినవారే. త్యాగయ్య కృతులు కేవల శ్రవ్యములైనట్టివి; క్షేత్రయ్యపదములు శ్రవ్యములే కాక అభినయానుకూలములగుటచే దృశ్యతా గౌరవమును గూడ పొందినట్టివి. సంగీతము, సాహిత్యము, అభినయము అను కళలు మూఁడింటికిని కూడలి యగుటచే త్రివేణీసంగమ మని చెప్పఁదగిన దాతని రసవత్పద సముదాయము.

ఆంధ్రము నందలి గేయములను కృతులు, కీర్తనలు, తత్త్వములు, పదములు, జావళీలు, పాటలు అని యాఱువిధములుగా విభజింపవచ్చును. ఇందు పదము, జావళి అను రెండును అభినయానుకూలములును శృంగార రస ప్రధానములు నైన గేయములే కాని జావళియందు శృంగారమును పదమునందు ప్రౌఢతయు ప్రాధాన్యము వహించును. పదములు రాగ తాళ విలంబముతో కూడియుండును. రాగవిలంబము వలన గాయకుఁడు వానిని పాడునప్పుడా రాగమునకు సంబంధించిన సూక్ష్మాతి సూక్ష్మ వివరములను గూడ ప్రదర్శించుట కవకాశముండును. అట్లే తాళ విలంబము వలన నభినయించు పాత్ర తన యంగ భంగిమల ద్వారా భావ విశేషములను వివరముగా ప్రదర్శించుటకు వీలేర్పడును. క్షేత్రయ్య పదములలో నుత్తమ పదముల కుండవలసిన

లక్షణము లన్నియు పుంజీకృతములై యుండును. అతనిచేత పదము పరిణతిపరాకాష్ఠ నందినది. అతఁడు "వేడుకతో నడచుకొన్న విటరాయఁడు" అను పదమున నాలుగువేల యొకవంద పదములు రచించినట్లు తెల్పియున్నాఁడు. అవిగాక యతఁడు రచించిన పదములు మఱికొన్ని యుండవచ్చును. వానిలో సుమారు నాలుగువందలు మాత్రమే యిప్పుడు లభించుచున్నవి.

క్షేత్రయ్య వట్టి పదకర్త మాత్రమే కాదు; అలంకార శాస్త్రముతో గాఢమైన పరిచయము సంపాదించి యందు నూత్న మార్గములు త్రొక్కఁజాలిన సామర్థ్యము గలవాఁడు. క్రీ. శ. 15 వ శతాబ్దిలో భానుదత్తుడను పండితుఁడు సంస్కృతమున రసతరంగిణి, అలంకారమంజరి యను లక్షణ గ్రంథములను రచించి, యందు పూర్వాలంకారికులు చూపని నాయికానాయక భేదములు కొన్ని ప్రదర్శించి, శ్రీకృష్ణ వర్ణనాత్మకములైన శ్లోకములను వానికి లక్ష్యములుగా నొసంగెనని చెప్పుదురు. క్షేత్రయ్య లక్షణ విషయమున భానుదత్తాదుల మార్గమునే యనుసరించినను లక్ష్యనిరూపణమునఁ గొంత విశేషము ప్రదర్శించెను. అతని లక్ష్యములు స్వానుభవము నుండియు లోకము నుండియు గ్రహింపఁబడిన వగుటచే సహజ తరములును సుందరతరములునై శోభిల్లును. క్షేత్రయ్య తరువాత నుండిన యొక యాంధ్రకవి భానుదత్తుని రసమంజరిని శృంగార రసమంజరి యను పేర నాంధ్రీకరించి క్షేత్రయ్య పదములనే లక్ష్యములుగా నొసంగి యుండెను. దీనిని బట్టి భానుదత్తుని శ్లోకములకంటె క్షేత్రయ్య పదములే యందలి లక్షణములు నిరూపించుట కెక్కువ యుచితములును మనోహరములునై యుండెనని భావింపవచ్చును. ఇది క్షేత్రయ్య శాస్త్ర పాండిత్యమునకు నిదర్శనము. ఇంతేకాక యతని పదములలో నచ్చటచ్చట కొక్కోకము కామసూత్రములు మున్నగు గ్రంథములతోఁగూడ నతనికిఁగల పరిచయము వ్యక్తమగు చున్నది.

పదములలో గొప్ప సంగీత కళా పాటవమును ప్రవేశపెట్టిన వారిలో నగ్రేసరుఁడు క్షేత్రయ్యయే. అతఁడు కొన్ని రాగముల చిత్రణమునందే దృష్టి కేంద్రీకరించినను ఆ రాగముల సమగ్రస్వరూపమును, అందలి విన్యాస వైవిధ్యమును ప్రదర్శించుటలో మాత్రము పరిణత సామర్థ్యమును ప్రకటించెను. "క్షేత్రయ్య రాగ స్వరూప చిత్రణ మతిసుందరము, మనోహరము. అదివఱ కెవ్వరును రాగమునకిట్టి యంద చందములను తీర్చిదిద్దిన వారులేరు. ఇట్టి రాగరచనచేసి, రాగమునకు రససిద్ధిని కల్పించి, రాగముయొక్క సంపూర్ణ స్వరూపమును నిరూపించి, సంగీతములో రాగమునకుఁగల ఉన్నత స్థానమును నిర్ణయించి, క్షేత్రయ్య తరువాతి వాగ్గేయకారులకును సంగీత వేత్తలకును మార్గదర్శియైనాఁడు."

రసభావ పదప్రయోగాది సాహిత్యాంశముల విషయమున గూడ క్షేత్రయ్య పదములకుఁగల విశిష్టత ప్రత్యేకమైనది. రసపోషణమున నాతఁడందె వేసిన చేయి. కాల ప్రభావము

ననుసరించి యతఁడును తన పదము లన్నింట శృంగార రసమునే ఎక్కువ అభినివేశముతో పోషించెను. శృంగారము వియోగ సంయోగములకు సంబంధించి మూఁడు రకములుగా నుండును. ఈ మూఁడును రక్తివిషయమున నుత్తరోత్తర విశిష్టము లై యొప్పారును. క్షేత్రయ్య తన పదము లందు వియోగ శృంగారమునే అధికముగా వర్ణించెను. అతఁడు సంయోగ శృంగారమును వర్ణించుచు రతిక్రీడాకుచగ్రహణాదులను ఆలింగన చుంబనాదులను వివరించిన పట్లును పెక్కుగలవు. అట్టి ఎడ నాతఁడు సభ్యతా మర్యాద నతిక్రమించినాఁడేమో యనిపించును. కాని సమకాలిక కావ్యములందలి శృంగార వర్ణనోద్వేగము పరిశీలించినచో నందు వైపరీత్యమేమియుఁగానిపింపదు. "మగువ తన కేళికా మందిరము వెడలెన్" అను పదము రత్యనంతర నాయికా స్వరూపమును ప్రత్యక్షము చేయుచున్నది. "ఒక్క గడియకే ఈలాగైతే ఇదేటి ఘనమే" అను పదమున శృంగార సాత్త్విక భావములు చక్కగా వర్ణింపఁబడినవి. ఇట్టి పదములలో క్షేత్రయ్య వర్ణన వైశారద్యము గూడ తేట తెల్లమగుచుండును.

క్షేత్రయ్య పదములందలి వస్తువిన్యాసము నాలుగైదు విధములుగాఁ గానిపించును. అందుకొన్నిట నాయికా వాక్యములు, కొన్నిట దూతి వాక్యములు, కొన్నిట నాయక వాక్యములు, కొన్నిట నాయికా నాయక సంభాషణములు వర్ణితములై యున్నవి. వీనిలో విరహోత్కంఠయైన నాయిక విరహము సైపలేక చెలికత్తెతో తన గోడువెల్లడించుకొను ఘట్టములును, నాయకుఁడన్యాసక్త చిత్తుఁడై యుండుట యెఱింగి నాయిక యాతని నుపాలంభించు ఘట్టములును అధికము. విరహోత్కంఠ, వాసకసజ్జిక, ఖండిత మున్నగు నాయికలందరు నీ పదములందచ్చటచ్చట చిత్రింపఁబడి యున్నారు. అట్లే స్వీయ, పరకీయ, సామాన్య అను భేదములకును, అందలి అవాంతర భేదములకును సంబంధించిన నాయికలును, దక్షిణానుకూల ధృష్టశఠాది నాయకులును అచ్చటచ్చట గోచరింతురు. కవి తానే నాయికా నాయకులయు, దూతికలయు, పాత్ర వహించి సందర్భోచితముగ భావములను వెల్లడించు చుండును. "మన మెట్టి నాయికా నాయకులను ఎటి అవస్థలను తలఁచుకొన్న అందుకు తగిన పదము క్షేత్రయ్య రచనలయందు కనఁబడఁ గల"దని శ్రీ. డా. సీతాపతి గారన్న వాక్యమెంతయు యథార్థము. ధీరులైన నాయకులును ప్రియావిరహవేదన విషయమున నొక్కొక్కప్పుడ ధీరులేయగుచుందురు. వారి విరహబాధను స్వయముగా చూచి, వారి మాటలు ప్రత్యక్షముగా విని వచ్చిన దూతిక "లింతదయ గల వానిసేల రావద్దంటివెంత నిర్దయురాలవె" యని నాయికలనే ఎదురునిందింప నారంభింతురు. కొందఱు నాయకులు దుఃఖితులై పలుకు దీన వాక్యము విని దూతికలు వారికి తమ చెలులపైఁగల యను

రాగమున కచ్చెరువు పొందుచుందురు. వారు నిరంతర నాయికా ధ్యానతత్పరులై "సొలసి వేసే మైన బ్రాయనీయాకార శోభనమె కనిపించునే, పిలిచి పేరుననొకటి పిలువఁబోయిన నీదుపేరు ముందుగఁదోఁచునే" యని పలువిధముల వలవంత వంత చెందుదురు. ఒక నాయిక "అట్టే యుండేవుసుమీ నా ప్రాణనాథ" అను పదమున "ఇంతలో నీవీడ రాకుంటే కన్నీరు కావేరి కాలువసుమీ, ఇంతింత నీకెమ్మొవితేనె లానకుంటే ఇది గోనో రెండేని సుమి" అని భవిష్య ద్విరహామును సూచించు చున్నది. ఈ విధముగా క్షేత్రయ్య తన పదములలో అన్ని రకములైన విప్రలంభ శృంగారములకును తావు కల్పించి యున్నాడు.

క్షేత్రయ్య కొన్ని పదములలో శృంగారమునకు బీజభూతమైన నాయికా నాయకుల నిర్మలమైన యనురాగమును జక్కగా వర్ణించెను. ఒక నాయిక" అక్కరో సరసుఁడుగాఁడని యాడుకొంటే యాడుకోనేరు" అను పదమున మువ్వగోపాలునిపై తనకుఁగల గాఢమైన యను రాగమును వ్యక్తము చేయుచున్నది. ఇంకొక నాయిక "తేరిపారజూచినచో గోపాలునికి దృష్టి తగులు"నని భావించుచున్నది. ఇది తిక్కనగారి "సుదతినిమై చక్కఁజూడంగ నోడెదకనుఁబాటు వోరయునోయని తలంచి" యను పద్యపాదమందలి భావము ను తలఁపించు చున్నది. నాయికా నాయకులు తాము దుర్భరమైన విరహావేదన ననుభవించుచునే తమ ప్రియుఁడును ప్రియురాలును ఆ బాధనెట్లు సైఁపజాలుచున్నారో అని దుఃఖించుట వారి యనురాగ విశేషమునకు పరాకాష్ఠ. ఇది తాను విరహము ననుభవించుచునే మేఘసందేశము నందలి యక్షుఁడు దయితా జీవితా లంబనార్థియై మేఘునితో సందేశము పంపించుటను స్మరణకు దెచ్చుచున్నది. "తాళఁగలవా కంచి వరద నేనిన్ను నెడఁబాయ" మున్నగు పదములిందుకు నిదర్శనములు.

క్షేత్రయ్య యెంత రక్తుఁడో యంత భక్తుఁడు. అతఁడు మువ్వ గోపాలుని ప్రాణేశ్వ రుఁడుగా భావించి తద్వియోగమును సైఁపలేక ఈ పదములను రచించినటు కనిపించుటచే నందలి శృంగారము మధుర శృంగారమని కొందఱు భావింతురు. భాగవతమున గోపికలయందు కొన్ని యెడల మోక్షకామముతోఁగూడిన ఇట్టి శృంగారము గోచరించును. క్షేత్రయ్య పదములలో శృంగారము పెక్కుచోట్ల భగవత్సంబద్ధమే యయ్యును రతిక్రీడాది వర్ణన పూర్వకమై లౌకిక సీమలను దాటఁజాలకపోవుటచే మాధుర్య భావము నిముడ్చుకొనలేక పోయినదేమో యనిపిం చును. లౌకికమైన కామమును గూడ నేదోవిధముగా ద్రిప్పి మోక్షరతి సహితమైన మధుర శృంగారముగా భావించుట కీ. శే. రామలింగారెడ్డిగారన్నట్లు కామము నాధ్యాత్మిక భావముగా

భ్రమించుట యగును. క్షేత్రయ్య లౌకిక శృంగారమునే వర్ణించె ననుకొన్నను అది యాతని భక్తి సంపదను తగ్గింపఁజాలదు. అతని పదతరంగిణులలో భక్తి శృంగారములను రెండుపాయలు జతగూడి ప్రవహించుట గోచరించు చుండును. "పరమాత్ముఁడౌ మువ్వ గోపాలునితో విన్నవించవే" "పరమాత్ముఁడే మువ్వగోపాలుఁడైన వరదుఁడు" మున్నగు పెక్కు చోట్లఁగల పరమాత్మ శబ్దప్రయోగము మువ్వగోపాలుఁడు సామాన్య నాయకునికి ప్రతినిధి మాత్రుఁడు కాఁడనియు పరబ్రహ్మమూర్తి యనియు సుస్పష్టము చేయుచున్నది." ఇద్దరి సందున పవ్వళించియున్న ఇంతి పేరేమిరా" అను పదమునందు ఇద్దరును జీవాత్మ పరమాత్మ లనియు నా ఇంతిమాయ యనియు కొందలు గూఢార్థమును వివరింతురు. కొన్నింట నిట్టి యర్థము సాధించుటకవకాశమున్నను అన్నింట నా యర్థమును కొనసాగించుట క్లేశకరమగును.

భావప్రకటనమున క్షేత్రయ్య మిక్కిలి ప్రౌఢుఁడు. అతనిపదములన్నియు వినువారి హృదయముల హత్తుకొను నిశితములైన భావముల నునికిపట్టులు. వానిలో గాంభీర్యముతోపాటు సౌకుమార్యమును నైశిత్యముతోపాటు ప్రసన్నతయు జతగూడి యుండును. "ఏమిసేయుదు మోహమెటువలెను దీరు" మున్నగు పదములు చదివిన నీ విషయము తేటతెల్లము కాఁజాలును. "వెలయనీదుముఖారవిందంబు లిఖయించి అలరువాసనలు వ్రాయఁగ నేరనైతి, కళలొల్కునీ మోవి కడగి వ్రాసితిఁగాని నెలత తేనియలుంచనే నేరనైతి" వంటిభావములు కాళిదాసాది మహా కవులకుఁదక్క నన్యుల కలవడునవికావు. క్షేత్రయ్య వర్ణనలు కడుంగడు విశదములై దృశ్యము లను పఠితల మనసునకు సాక్షాత్కరింపఁజేయు చుండును. "మగువ తనకేళికామందిరము వెడలెన్". మున్నగు పదములట్టి భావచిత్రములకు నిదర్శనములు. క్షేత్రయ్య భావనలోతైనది; పరిశీలన నిశిత మైనది. వాని సాయమున నాతఁడల్పవిషయమును గూడ నత్యంత హృదయావర్జకముగా తీర్చి దిద్ది యుండెను.

క్షేత్రయ్య పదప్రయోగము శ్రావ్యతా మాధుర్యములకు వలెనె భావవ్యంజన సామర్థ్య మునకును, దేశితనమునకు వలెనె సౌందర్యమునకును నునికిపట్టై ఎంతో హృద్యముగా నుండును' ఆనాటి పలుకుబడులెన్నో అతని పదములందు గోచరించును. అతఁడు మాఱు మూలపదములను వాడక సర్వసుబోధములు, జాతీయములు నైన పదములనే యెక్కువ వాడియుండెను. శబ్ద రత్నాకరకారుఁడు కొన్ని పదములకు లక్ష్యములుగా క్షేత్రయ్యపదములనే యుదాహరించెను. కొన్ని శబ్దములకతని పదములు తప్పనితరాధారములు కానరావు. ఈ విషయ మతని ప్రామాణికత్వ

మును ప్రకటించుచున్నది. ఆతని పదములలో "వచ్చిని చేసిని" వంటి వ్యావహారిక ప్రయోగములు కొన్ని గోచరించును. పాడుటకే వ్రాయఁబడిన గేయములలో నట్టివి యుండుటలో వింత లేదు. "అరటాకుముల్లు సామ్యమైనందుకు, తోటకూర దొంగవలె తొలగిపోయే వాడవు, పాముడి జోగివలె పోయెనా బ్రతుకు, బావిలోని నీరు వెల్లువపోయీనటవె, చేత కాసులేదుకాని చేసైగలె చిందిమీసై మిట్టిపడెను" మున్నగులోకోక్తులును, జాతీయములును అతని రచనలో విరివిగా వాడఁబడినవి "శ్రీపతి సుతుబారికి నేనోపలేక నిను వేడితే కోపాలా! మువ్వగోపాలా!" అను చోట వలె కొన్ని పదములలో నను ప్రాసాదుల ప్రయత్న సిద్ధములై అధికమైన శ్రావ్యత చేకూర్చుచున్నవి. అతని పదములలో పదశయ్యాయున సహజముగా నుండవలసిన లాలిత్యమును తెలుఁగు భాషకు నిసర్గమైన సంగీత మాధుర్యములును నిండారి యుండును.

క్షేత్రయ్యపదము లభినయాను కూల్యమునకు పేరొందినవి. అవి సాహిత్య దృష్టితోఁ జూచినను, సంగీత దృష్టితోఁజూచినను అభినయ దృష్టితోఁజూచినను అప్రతిమాన సౌదర్య శోభితములై ఆశ్రయించిన వారికెల్ల ఆనందామృతమును చూఱలిచ్చును. చదువునప్పుడుకంటె పాడునప్పుడును, పాడునప్పుడుకంటె నభినయించునప్పుడును, వాని సౌందర్యమధికముగా గోచరించును. సాహిత్య సంగీతాభినయ సర్వస్వము లనఁదగిన యిట్టి పదములను సహస్రములుగా సృజించి క్షేత్రయ్య పద వాఙ్మయ లక్ష్మికి చేకూర్చిన ప్రత్యగ్రశోభయింతింత నరానిది.

డా. దివాకర్ల వేంకటావధాని

ప్రస్తావన

శ్రీమద్ భగవద్గీత 13వ అధ్యాయమున "ప్రకృతినుండి శరీరమునుపొంది అవివేకముచే నలుముకొనబడిన జీవాత్మకు తాను వేరు, శరీరము వేరు అనుజ్ఞానము భోగాయతనమగు ఈ శరీరము నందుండునది నేననుజ్ఞానము కలుగుటయే విద్య. ఈ సత్యమును తెలుసుకొనిన వాడే క్షేత్రమను శరీరమును తెలిసినవాడగు క్షేత్రజ్ఞుడగు చున్నాడు." అని శ్రీకృష్ణపరమాత్ముడు అర్జునునకు ఉపదేశించెను. వేత్తయగు క్షేత్రజ్ఞుడును ఇట్టి మహానుభావుడే యనుకొనవలసి యున్నది.

శ్రీ మువ్వ గోపాల ముద్రాంకితములుగా పదములు చెప్పిన క్షేత్రజ్ఞులను వాగ్గేయకారులు సుమారు క్రీ. శ. 1610 - 90 ప్రాంతములకు మధ్య ఉండినట్లు ఊహించవలసి యున్నది. కృష్ణాతీరమునందలి కూచిపూడికి దగ్గరలో గల 'మువ్వ' వీరి స్వస్థలమని వాడుక. మధురభక్తి సంప్రదాయము ననుసరించి ఈ ప్రపంచమునందలి సర్వ వ్యాపారములు జీవాత్మ, పరమాత్మల లీలా విశేషములే. ఇందు శ్రీ మువ్వ గోపాలదేవుడే నాయకుడు. సృష్టియందలి తక్కిన జీవాత్మలన్నియు నాయికలే. ఈ భావమును సంగీత సాహిత్యాభినయములలో రంగరించి క్షేత్రజ్ఞులు తమ పదములందు పొందుపరచి రసజ్ఞులకు అందించినారు. విద్యాపతి, జయదేవుడు, తాళ్ళపాక అన్నమయ్య మొదలగు వైష్ణవ భక్తులవలె నీతడును చిరస్మరణీయుడు.

క్షేత్రజ్ఞుడు, వేడుకతో నడుచుకొన్న విటరాయడే! అను 'మేరువ' పదమునందు మధుర తిరుమలేంద్రుని (క్రీ. శ. 1623 - 59), తంజావూరి అచ్యుత విజయ రాఘవుని (క్రీ. శ. 1633 - 73), బలవంతుడగు గోలకొండ బాదుషాను (క్రీ. శ. 1622 - 72), దర్శించి వారివారి ఆస్థానములలో పదములు పాడినట్లు చెప్పుకొన్నాడు. ఈ పదముల సంఖ్య 4200; నలుబదియేండ్లు

అసంఖ్యాకములును, రసవంతములును నగు తన రచనలతో దక్షిణాపథము నంతయు ఆనంద డోలికలలో నూపి, సార్థక నామధేయుడై వివిధ క్షేత్రములను దర్శించుచు, ఇతడు ఎచ్చటనో గోపాల దేవునియందు ఐక్యమైనాడని ఊహించ వలసి యున్నది.

శ్రీ విస్సా అప్పారావుపంతులుగారు శ్రమించి సంపాదించిన వివరములతో క్షేత్రజ్ఞుల జీవితచరిత్ర యిట్లుండవలెను, అని ఒక కథను రసజ్ఞులకు అందించినారు. ఆ కథయు సమంజసముగానే యున్నది. కాని ఇదమిద్ధమని చెప్పుటకు ఆధారములులేని కథలు కర్ణాకర్ణిగా వినవచ్చుచున్నవి. వీనియందలి సత్యాసత్యములను తెలుసుకొనుటకు ప్రయత్నించుట విఫలమని ఆయా సందర్భములయందు వానిని పెద్దల వలన తెలుసుకొనిన విధముగానే వ్రాసితిని. క్షేత్రజ్ఞులను గురించి ఇంతకంటె తెలుసుకొనుటకు ఆధారములు లభ్యము కాలేదు.

ఇంతవరకు దొరికిన పదములయందలి కొన్ని విశేషములను పరిశీలింతము. శ్రీ విస్సా అప్పారావు గారికి దొరికినవి 329 పదములు. శ్రీ గిడిగు సీతాపతి గారు సంపాదించిన పదములు మరికొన్ని, ఏది ఎట్లున్నను 400 ల పదముల కన్న సాహిత్యములు లభ్యమగుట లేదు. అందు కానవచ్చు రాగములు.

1. తోడి, 2. అసావేరి, 3. పున్నాగవరాళి, 4. ధన్యాసి, 5. ఘంట, 6. ఖండె 7. ఆహిరి, 8. వసంతభైరవి, 9. సావేరి, 10. మంగళకైశిక, 11. మారువ, 12. శౌళి, 13. నాదనామక్రియ, 14. ఫరజు, 15. సౌరాష్ట్ర, 16. సింధూరతిలక, 17. భైరవి, 18. హిందోళ, 19. హిందోళవసంతము, 20. ఆనందభైరవి, 21. హుసేని, 22. ముఖారి, 23. కాపి, 24. కానడ, 25. మధ్యమావతి, 26. సైంధవి, 27. శ్రీరాగము, 28. కాంభోజి, 29. యదుకులకాంభోజి, 30. ద్విజావంతి, 31. కేదారగౌళ, 32. సురటి, 33. శహాన, 34. శంకరాభరణము, 35. బేగడ, 36. నీలాంబరి, 37. అఠాణా, 38. దేవగాంధారి. 39. కురంజి, 40. బిళహరి, 41. నవరోజు, 42. కన్నడ, 43. సామంతము, 44. వరాళి, 45. పంతువరాళి, 46. గౌరిపంతు, 47. కల్యాణి, 48. సారంగ, 49. మోహన. ఇందు సింధూర తిలక, ఖండె, గౌరిపంతు రాగములు నాకు లభ్యమైన గ్రంథములయందుగాని, వాడుకయందుగాని కానవచ్చుట లేదు. మంగకైశిక, మారువ సామంతము సైంధవి, ఘంట, ఈ రాగములు సంగీత సంప్రదాయ ప్రదర్శిని, మొదలగు గ్రంథములందు కానవచ్చుచున్నవి.

కాంభోజి, తోడి, భైరవి, ఆనందభైరవి, సావేరి, ముఖారి, హుసేని, మొదలగు ప్రాచీన ప్రసిద్ధ భాషాంగ రాగములలో పదములు ఎక్కువగా కలవు. తాళ్ళపాక అన్నమయ్య వారు, పురందర దాసులవారు, వీరిరువురి తరువాతివారైన క్షేత్రజ్ఞుల నాటికి ప్రచారమునందు గల రాగములు చాలావరకు భాషాంగములేయని తోచుచున్నది. ఇటు తరువాతనే మేళకర్తలను గుణించి, వానిని జనకరాగములుగా గుర్తించి, అప్పటికి వాడుకలోగల అన్నిరాగములను ఈ మేళకర్తలకు జన్యరాగములుగా నిర్ణయించి, రాగములయందు భాషాంగ, దేశీయ విభాగము లను గూడ చేర్చుకొని రాగ ప్రస్తారములు జరిపినట్లు తోచుచున్నది. కనుకనే కాపీ, సారంగ, మొదలగు రాగములయందు 2 మధ్యమములు, 2 గాంధారములు, 2 నిషాదములు వచ్చుచున్నను, భాషాంగ దేశీయ రాగములుగా వానిని గుర్తించి కర్నాటక సంగీత పద్ధతియందు స్థిరనివాస మిచ్చి యున్నారు. అటులనే ద్విజావంతి, భైరవి, ముఖారి, నీలాంబరి, ఆనందభైరవి, మొద లగు రాగముల యందుగల సందర్భానుసారములగు అన్యస్వర ప్రయోగములను పరిహరింపక భాషాంగములుగానే చెప్పుకొనుచు వచ్చిరి. ఇప్పుడు వాడుకలో ఉన్నరక్తి రాగములలో క్షేత్ర జ్ఞుల పదముల యందలి ప్రయోగములే ఆధారములుగా తోచుచున్నవి.

తోడి, ఆహిరి, మంగళకైశిక, మారువ, గౌళి, భైరవి, హిందోళవసంతము, ముఖారి, కాపీ, కానడ, ద్విజావంతి, సురటి, బేగడ, కల్యాణి, సారంగ, మొదలయిన రాగముల యందు గల కొన్ని సంచార సందర్భములను గమనించినచో క్షేత్రజ్ఞుని కాలమునాటికి ఈ రాగములు ఎట్లుండెడివో, ఇప్పుడు ఎట్లు మారిపోయినవో కొంతవరకు తెలుసుకొనవచ్చును. ఆయా రాగ ములను గురించి వివరణ వ్రాయునప్పుడు కొన్ని ప్రయోగములను చూపి యున్నాము. క్షేత్ర జ్ఞులు వాడిన రాగముల యందుగల యితర వాగ్గేయకారుల రచనలను పరిశీలించినచో క్షేత్రజ్ఞుని సంగీత ప్రభావము తరువాతి వాగ్గేయకారులపై ఎంతగా ప్రసరించినదో విజ్ఞులకు విదితమగును.

క్షేత్రజ్ఞుని పదములుగాక తిరువొత్తియూరు? (బొల్లవరము)వారు, శోభనగిరివారు, సారంగపాణి, మొదల యిన వారి పదములు వాడుకయందుగలవు. కాని క్షేత్రజ్ఞుని పదములే ప్రసిద్ధములైనవి. సౌకుమార్యములగు సాహిత్యభావములను, అభినయమునకు అనువగురీతిని సంగీతమున పొదిగి చెప్పుటయందు క్షేత్రజ్ఞులు సిద్ధహస్తులు.

ఈ పుస్తకమునందు అచ్చయిన పదములుగాక విశాలమైన ఆంధ్ర, తమిళ, కర్నాటక, కేరళ దేశములయందుగల మహావిద్వాంసులు, వయోవృద్ధులు, అయిన వారికి, ఇంకను ఎన్నియో

పదములు పాఠమున ఉండిన ఉండవచ్చును. పాఠభేదములును ఉండవచ్చును. నాకు లభ్యమైన రీతిని స్వరపరచిన విధము మాత్రమే ఇది.

పదములు తొలుత 1936 ప్రాంతమున సేలమునందు నేను మాగురువులు శ్రీమతిసీతా మహాలక్ష్మి, శ్రీపద్మనాభ అయ్యర్ గారివద్ద సంగీతాభ్యాసమును చేసుకొనుచున్న సమయమునందు క్షేమము గల యింటికి ఎదురింట నున్న ఒక వయోవృద్ధుని వలన విని తెలుసు కొంటిని. వారు ఈ పదములను పాడుచూ, వాని యందలి ప్రాశస్త్యమును చెప్పుచూ, అప్పటికే గతించిన అనేక మంది గాయనీ గాయకుల కౌశల్యమును వివరింపుచూ, వారితోనే పదములు అంతరించి పోయి నట్లున్నవని వాపోవుచుండెడివారు. నేను మా గురువుల వద్ద ఈ విషయమును ప్రస్తావించగా ఆమె నన్ను ప్రోత్సహించి, "యివి సంగీత సాహిత్యముల యందు అనన్య సామాన్యములైన అపురూపరచనలు. వీటిని అందిన విధముగా నీవు స్వరపరచి యుంచుకొను" మని చెప్పిరి. అప్పటి నుండి నేను ప్రతి దినము ఆ వయోవృద్ధుని కడకు చని ఆయనచే పదములు పాడించు కొని, వానికి స్వరములను వ్రాసుకొనుచూ సేకరించుట ప్రారంభించితిని. ఒక డైనను వినువాడు దొరికెనను సంతోషమున, ఎన్ని సార్లు పాడమని అడిగినను కోపగించు కొనక నాకు ఈపదములను మహోన్నత సంపదను దానము చేసిరి. వారి పేరైనను తెలుసు కొనజాలని తెలివి తక్కువ తనమునకు ఇప్పటికిని చింతించుచున్నాను.

అప్పుడు నేను చిన్న వయస్కుడనగుటచే క్రొత్త విషయములని పదములను సేకరించినను, ఇందుగల శృంగార సాహిత్యములను పెద్దల ఎదుట పాడుటకు సంకోచించి, చాలా దినముల వరకు నావద్ద క్షేత్రజ్ఞుల పదములు గలవను విషయమును కూడా ఎవ్వరికిని చెప్పనైతిని. శ్రీ విస్సా అప్పారావు పంతులు గారు, శ్రీ పిశాట్ల శంకరశాస్త్రిగారు, ఒక సందర్భమున కలిసి యుండగా నేను పదములను పాడి వినిపించితిని. వారు విని, ఇవి సరియైన పాఠమున వీనికి వచ్చినవని నిశ్చయించి నన్ను ప్రోత్సహించి స్వరపరచి వ్రాయించుట జరిగినది.

మొదటి ముద్రణమును ఆంధ్రగానకళాపరిషత్తువారు వేయించిరి. అందు అనుకోనని ఇబ్బందుల వలన కొన్ని పదములను మాత్రమే వేయుటయు, తప్పొప్పులను సరిచూచు పని నేను చేయుటకు వీలుకలుగక పోవుటవలనను, ఆపని చూచిన వారికి క్షేత్రజ్ఞుని రచనా విధానము ఆకళింపు నందు లేకుండుట వలనను, ప్రథమ ముద్రణమున కొన్ని హెచ్చుతగ్గులు, స్వరసందర్భ శూన్యములు దొర్లిపోయినవి. ప్రథమ ముద్రణమునకు సంపాదకత్వమును సంగీత కళానిధి

కీ. శే. శ్రీ టి. వి. సుబ్బారావుగారిపై ఉంచుట జరిగినది. వారు తమకు న్యాయమని తోచిన విధముగా దిద్దుబాట్లు అనేకములు చేసినారు. కాని నాకు మాత్రము తెలిసినది తెలిసినట్లే అచ్చు వేయుట న్యాయమని తోచినది. ఏలననగా పెద్దలు, వయోవృద్ధులు పాడి అందించినవి సంప్ర దాయములు కానేరవని చెప్పుటకు మనకు అధికారములేదని నా మతము. ఉదాహరణకు ఆనంద భైరవి రాగమున అంతరగాంధారము, శుద్ధ ధైవతము, కాకలినిషాదము మొదలయినవి యథా సందర్భంగా వచ్చునప్పుడు శాస్త్ర విరుద్ధమని పాడకుండినచో వినెడి వారికది ఆనందభైరవి రాగ ముగా తోచక, వేరేదియో అగును. ఇట్లు పాడెడి పద్ధతి ఈ నాటిదా ? లేక క్షేత్రజ్ఞుని కాలము నాటిదా ? అని తర్కించుట వలన ఎంత మాత్రమును ప్రయోజనము లేదు. అట్లని సంప్రదాయ ములను వ్యతిరేకించమని గాదు నా మతము. సంప్రదాయము నందును, "పదుగు రాడుమాటను" పాటించమనియే నా మతము. కనుకనే నేను మా గురువుల వద్ద అభ్యసించిన విధముగనే రాగ స్వరూపములను ఇందు పొందు పరచితిని.

క్షేత్రజ్ఞుని పదముల యందుగల కొన్ని రాగములకు లక్షణములను వ్రాయుసందర్భమున, వెంకటమఖి సంప్రదాయము ననుసరించి, శ్రీ సుబ్బరామదీక్షితుల వారు వ్రాసిన సంగీత సంప్ర దాయప్రదర్శిని యను గ్రంథమునందు గల రాగలక్షణములతో పోల్చి వివరించి యున్నాను. సుమారు నూరు, నూటయాబది పండ్ల క్రిందటివగు రాగస్వరూపములను శ్రీ సుబ్బరామదీక్షితుల వారు ఈ గ్రంథమున మనకు అందించి యున్నారు. కనుక క్షేత్రజ్ఞుని పదముల యందలి రాగములు వీనితో సరిచూచుట న్యాయమని నా భావము.

నాలో నిద్రాణమై యున్న సంగీతమును మేల్కొలిపి, పదములను పాడించుకొని, వాని యందలి సొగసులను నా కెరుకపరచి, రసానుభూతిని కలిగించిన మిత్రులు మహాకవి కీ. శే. శ్రీ నండూరి వెంకట సుబ్బారావు పంతులు గారికి సర్వదా నే కృతజ్ఞుడను. వీరి తరువాత రెండు దశాబ్దములు మరల పదములను గురించి, ఆలోచించుటకుగాని, పాడి వినిపించుటకు గాని, నాకు సందర్భమే రాలేదు. మిత్రులు శ్రీ ఇ. ఎన్. పురుషోత్తమన్ గారితో పరిచయము కలు గుటయు, వారు పదములు విని ఆనందించుచూ, నన్ను రేడియో కార్యక్రమములలో పదములు ప్రసారము చేయమనుటయు జరిగి, ఇవి తిరిగి వెలుగులోనికి వచ్చినవి, అని అనుకొనుటలో అతిశ యోక్తి ఏమియు లేదు. వారికి నా ధన్యవాదములు. సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ ఆర్. ఆర్. కేశవమూర్తిగారు అడిగినంతనే రెండవ ముద్రణమునకు తమ అభిప్రాయమును చక్కగా వ్రాసి యిచ్చి నందుకు వారికి నా కృతజ్ఞతలు. పదముల యందలి సాహిత్య సౌకుమార్యములను వివరింపుచు, ఆచార్యులు డా. దివాకర్ల వెంకట అవధానిగారు తమ వ్యాసమును ఈ గ్రంథము నందు అలంకరించిరి. వారికి నా కృతజ్ఞతలు.

క్షేత్రజ్ఞుని పదములను ప్రచారమునకు తెచ్చి వాని యందుగల రససంపదను శ్రోతలకు అందించవలెనను సదుద్దేశముతో ఆకాశవాణి హైద్రాబాదు కేంద్రము నందలి స్టేషను డైరక్టరు శ్రీ కె. కందస్వామిగారు శ్రద్ధవహించి, సుప్రసిద్ధ గాయనీ గాయకులచేత పదములను పాడించి ప్రచారమగుటకు ప్రోత్సాహము ఇచ్చి గ్రంథరూపమున వెలువరించుటకు వీలుగా వ్రాతప్రతిని తయారు చేయమని చెప్పుటయు జరిగి నందున నేను పనికి పూనుకొనుటయు, అతిశీఘ్రకాలముననే నాశ్రమ ఫలించి గ్రంథము వెలువడుటయు జరిగినది. దీనికి శ్రీ కందస్వామిగారికి నేనెంతయో కృతజ్ఞుడను.

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీవారి ఆధ్వర్యమున శ్రీ కె.ఆర్. పరమహంస (ప్రత్యేకాధికారి) గారు అమూల్యములయిన కర్నాటక సంగీత గ్రంథములను ఎన్నిటినో ముద్రింపించు భారమును వహించుచు, క్షేత్రజ్ఞ పదములను కూడా ప్రకటించు సంకల్పమును వ్యక్తపరచి, తప్పొప్పులను సరిచూచు బాధ్యతయు నాపైనే యుంచి ప్రకటింప బూనుకొనిరి. నేనును రెండవ ముద్రణ వేయునప్పుడు రాగలక్షణములు, అవతారికలు, ఇంకను ప్రథమ ముద్రణము నాటికి సరిచేసుకొని అచ్చువేయుటకు ఇవ్వజాలక ఉండిపోయిన 57 పదములను కలిపి మొత్తముగా 135 పదములను సమగ్రమగు లక్షణ గ్రంథముగా వేయనెంచి వ్రాతప్రతిని సిద్ధపరచి యుంచుకొని యుండుట వలన పరమహంస గారు అడుగగనే గ్రంథ వ్రాతపతిని వారికి ఇవ్వ గలిగితిని. వారును అతి శ్రద్ధతో ముద్రణా కార్యమును జరిపించి సుందరముగా ఈ గ్రంథమును వెలువరింపచేసిరి. దీనికి వారికి నా కృతజ్ఞతా పూర్వకములగు ఆశీస్సులు. చాలా శ్రద్ధ వహించి తప్పులు లేకుండా త్వరగా గ్రంథము ముద్రించుటకు సహకరించిన నాట్యకళ ప్రెస్ వారికి నా కృతజ్ఞతలు.

వ్రాతప్రతులను తయారుచేయుట యందును, అచ్చయిన వానిని సరిచూచుటయందును కాలప్రమాణమునకు తగినరీతిని పాడిచూచి, నాకు చేదోడు వాదోడుగా మెలగిన నా సోదరుడు చి. పురుషోత్తమునకు, అతని కుమార్తె చి. జోగులాంబకును, నా శిష్యురాలు ముప్పవరపు శాంతకుమారి మొదలైన నా సన్నిహితులకు ఆశీస్సులు.

హైదరాబాద్
27-11-78

మంచాళజగన్నాధరావు

విషయ సూచిక

సంఖ్య	మొదటి పంక్తి	రాగం	తాళం	పుట
1.	ఇన్నాళ్ళవలె గాదమ్మా	తోడి	త్రిపుట	1
2.	ఏమని దూరితివే? కోమలీ!	,,	ఆది	5
3.	ఏమంటినమ్మా ? నాసామి	,,	త్రిపుట	9
4.	మ్రొక్కేర ! చలమేల?	,,	,,	13
5.	నెలత అతడు అలిగేదిఎల్ల	,,	ఆది	16
6.	సుదినమాయెనే ! యీ ప్రొద్దు	,,	త్రిపుట	19
7.	సరసిజాక్షి! నీ జన్మము	,,	,,	22
8.	ఉన్నబోటి చెలులైతే	ఆసావేరి	ఆది	25
9.	ఎందుకు పగజేసెనో? కమలజుడు	,,	త్రిపుట	28
10.	తగుణిరో! నే నందాక	,,	ఆది	31
11.	ఎటుల మరచి యుందునే	,,	త్రిపుట	34
12.	తెలిసి యొకరి సొమ్మా?	పున్నాగవరాళి	,,	37
13.	నిన్నుజూడ గలిగే నిన్నాళ్ళకు	,,	,,	40
14.	చల్లనాయెరా	ధన్యాసి	,,	43
15.	చక్కని దయగలదా యిది	,,	ఆది	47
16.	ఈమేను జీవునకు	ఘంటారవము	ఝంప	49
17.	వన్నెకాడిందు రాగానే	,,	ఆది	52
18.	ఏలవంచితినమ్మా	,,	ఆది	55
19.	ఫలమింక యేమికద్దు?	ఖండె	త్రిపుట	57

సంఖ్య	మొదటి పంక్తి	రాగం	తాళం	పుట
20.	ఏరీతి వేగింతునే ? ఓ చెలియా!	ఆహిరి	త్రిపుట	61
21.	ఏమిసేతునే ? కొమ్మా!	,,	,,	65
22.	రామరామ ప్రాణసఖి నెడబాసి	,,	ఝంప	69
23.	తాళరాదమ్మా ! ఓయమ్మ!	,,	ఆది	73
24.	ఇంతరావు జేసితే	వసంతభైరవి	,,	76
25.	ఇక్కడ లేదే మనసు	,,	త్రిపుట	80
26	బాగాయె నీవగలెల్ల	సావేరి	,,	83
27.	ఈలాగటవే బుద్ధి	,,	ఆది	86
28.	హితవైన చోట	,,	త్రిపుట	89
29.	లేమరో మా మువ్వగోపాలుడు	,,	,,	93
30.	అలుకో పాలయలుకో	,,	,,	96
31.	తాళి మొకరి కన్నా వద్దా	మంగళకైశిక	,,	101
32.	అమ్మమ్మ వీడెంత	మారువ	,,	104
33.	ఎంతమాటలాడెనమ్మా	,,	,,	108
34.	కోడికూసె నయ్యయ్యో	గౌళి	,,	111
35.	ఇంత తెలిసియుండి	,,	,,	115
36.	అయ్యయ్యో వెగటాయెనే	నాదనామక్రియ	,,	118
37.	ఏమనెనే సుద్దులు	ఫరజు	,,	122
38.	ఏ తీరున రమణిని	సౌరాష్ట్రి	,,	125
39.	ఇద్దరివలెనే కూడి	,,	,,	129
40.	చక్కనయ్యా యేమి యుపచారము	,,	,,	132
41.	ఇకనిన్ను నమ్మరాదే	,,	,,	134
42.	తప్పించుకొంటి ఏమాయె	సింధూరతిలక	ఆది	137
43	ముందటివలెనాపై	భైరవి	త్రిపుట	140
44.	ఎవ్వరి నంపుదు	,,	,,	144
45.	అపరూప దర్శనం బాయగదా	,,	,,	148
46.	సామిగా రారా యంటే	హిందోళ	,,	151
47.	పలుకు లేటికి దయలు	హిందోళవసంతం	,,	155
48.	చూడని కూడని నిందలు	ఆనందభైరవి	,,	159

సంఖ్య	మొదటి పంక్తి	రాగం	తాళం	పుట
49.	శ్రీపతి సుతుబారికి	ఆనందభైరవి	ఆది	163
50.	రేపు వత్తువుగాని	,,	త్రిపుట	167
51.	మంచి దినము నేడే	,,	ఆది	170
52.	ఊరకే చలము చేసేవేలా	,,	త్రిపుట	174
53.	ఏమని తెలుపుదు	,,	,,	178
54.	అలిగితే భాగ్యమాయె గాకేమి	హుసేని	,,	182
55.	తెలిసె నీ నెనరు	,,	ఆది	187
56.	అడుగరమ్మా	ముఖారి	త్రిపుట	191
57.	ఐరాదే నేస్త మమ్మలార!	,,	తిశ్రఏక	195
58.	పదరి వాని చేతిపైడి	,,	ఆది	198
59.	ఏమనే వానతీరా	,,	త్రిపుట	201
60.	నా మనసు వంటిదే నీమనసైతే	,,	,,	203
61.	సామికి సరి ఎవ్వరే!	,,	,,	208
62.	ఇన్నాళ్లు తెలియగనైతి	కాఫి	,,	211
63.	అదరినే మోవి తనకు	,,	,,	215
64.	ఏమిసేతునే కొమ్మ!	కానడ	,,	218
65.	తనయాస వలెనుండ	,,	,,	222
66.	నన్ను నీవు తలచేది	మధ్యమావతి	,,	225
67.	తెలిసీ తెలియలేక	,,	ఆది	229
68.	దొంతర విడెముతో	సైంధవి	త్రిపుట	233
69.	మేలు మేలురా నిన్ను	,,	,,	237
70.	మనసు నిన్నెడ బాయదు	శ్రీ	,,	240
71.	వదరక పోవేవాడు	కాంభోజి	,,	244
72.	నిన్ను నీవే నొచ్చుకొనేవు	,,	ఆది	250
73.	ఎందుకు ఈ మాటలేల?	,,	త్రిపుట	253
74.	అక్కరో! వానికి నాపై హర్షము	,,	,,	257
75.	మోసమాయె నాబుద్ధికి	,,	ఆది	260
76.	సామాన్యముగాదే వానిపొందు	,,	త్రిపుట	263
77.	ఏమిసేయుదు మోహమెటువలె	,,	ఝంప	266

సంఖ్య	మొదటి పంక్తి	రాగం	తాళం	పుట
78.	ఎటువంటి మోహామోగాని	కాంభోజి	ఝంప	269
79.	ఇంతదయగలవాని నేల రావద్దంటి	,,	,,	274
80.	విందు బూచి తిరిగేనే	యదుకుల కాంభోజి	త్రిపుట	278
81.	ఎంత చక్కని వాడే నాసామి	,,	ఆది	282
82.	చెల్లెలో పాలగిరి వెన్నుడు	,,	,,	285
83.	ఏమోనేర మెంచుక	ద్విజావంతి	త్రిపుట	288
84.	లే మరో యూరకే పవ్వళించి	కేదారగౌళ	ఆది	292
85.	అమ్మ నేజెల్ల నీవెక్కడి యాడుదానవే	,,	త్రిపుట	296
86.	పోయిరమ్మనవే ముద్దుగుమ్మ	,,	తిశ్రఏక	301
87.	రమ్మనవే సముఖాన	,,	త్రిపుట	304
88.	ఇందుకు పగజేసినా	,,	ఆది	307
89.	ఏమందునమ్మా	,,	త్రిపుట	310
90.	ఎవరివల్ల దుడుకు	సురటి	త్రిపుట	313
91.	ఇంటికి రానిచ్చెనా	,,	,,	317
92.	ఏమో రాదమ్మా !	శహన	,,	321
93.	మేరగాదు రమ్మనవే	,,	,,	325
94.	ఎవ్వడే వాడు నేను	శంకరాభరణం	,,	329
95.	ఇంత మోహ మేలరా	,,	,,	333
96.	అందగాడవౌవుదులేరా	,,	,,	338
97.	ఎంతలేని ఎంచకురా	,,	ఆది	342
98.	వెతకితేరా	బేగడ	త్రిపుట	346
99.	మగువయింత దుడుకు	,,	,,	350
100.	అది నోముఫలమే	,,	,,	354
101.	ఎందుకు వచ్చెనో	,,	తిశ్రఏక	358
102.	ఎటువంటివాడే	నీలాంబరి	త్రిపుట	361
103.	ఎవతె తాళునమ్మా	అఠాణా	,,	365
104.	దక్కితి నంటే దయసేయవు	,,	,,	369
105.	అక్కరో యొర్వనివారు	,,	,,	372
106.	వేడుకతో నడచుకొన్న	దేవగాంధారి	ఆది	376

సంఖ్య	మొదటిపంక్తి	రాగం	తాళం	పుట
107.	ఇటువంటి వాడనుచు	కురంజి	ఝంప	380
108.	చేత కాను లేదు కాని	బిలహరి	త్రిపుట	384
109.	చేపట్లుకా వచ్చునా	,,	,,	388
110.	ఏలవచ్చితివే	నవరోజు	,,	392
111.	ఇటువంటి నా వలపు	కన్నడ	,,	396
112.	తెలియనైతినమ్మ ఓయమ్మ	సామంతం	,,	399
113.	మనవి సేయగనేలే ?	,,	,,	404
114.	ఇంత ప్రొద్దాయె	వరాళి	,,	407
115.	ఇంతకంటె తానన్నేమి చేసేని	,,	,,	412
116	ప్రొద్దుపోదు నిదుర రాదు	,,	,,	417
117.	నేను మంచిదాన గనుక	పంతువరాళి	,,	420
118.	నేరమాకొమ్మ వాడెందుకే	గౌరిపంతు	,,	424
119.	ఐతేగాని నిన్నేనమ్మ	,,	,,	428
120.	కొంచెగత్తెలా	,,	త్రిపుట	430
121.	ఓయమ్మ వీరెంత	కల్యాణి	తిశ్రఏక	433
122	నీపొందుసేయక మాన	,,	త్రిపుట	437
123.	నిలువున నిలువెడు ధనము	,,	,,	441
124.	రారా ! నా సామి రారా	,,	,,	445
125.	రారా ! నా సామి రారా	,,	,,	447
126.	ఇద్దరి సందున	,,	,,	450
127.	కంచివరదుని పొందు	,,	,	455
128.	ఎందుదాచుకొందు	,,	,,	457
129.	ఎక్కడినేస్తము	సారంగ	,,	460
130.	అలుకతీరెనా	,,	,,	463
131.	తగిలితివింక నిన్ను	మోహన	,,	467
132.	ఇక నిన్ను పోనిత్తునా	,,	,,	472
133.	గడియ గడియకు మనవి	,,	,,	476
134.	మగువతనకేళికామందిరము	,,	,,	481
135.	పరదేశమున చేసిన	మోహన	త్రిపుట	485

గమనిక

అక్షరకాలమును తెలియచేయుటకు చుక్కలను (.......) మాత్రమే వాడియున్నాము. అనగా ఒక క్రియయందుగల రెండక్షరముల కాలప్రమాణము సూచించుటకు ఉపయోగించిన గుర్తులు 1. . . 2. స స — 3. సా రి స — 4. స స రి — 5. సా — రి స 6. సా రి స సా రి స అనునవి.

సంగతులయందు తిరిగి పాడుకొనవలసిన ఆవృత్తములను వ్రాయక, మార్పుగల ఆవృత్తములను మాత్రము వ్రాసియున్నాము. అనగా సంగతి నంతయు తిరిగి పాడుకొనుచు, ఏ ఆవృత్తమున మార్పుసూచించితిమో, దానిని మాత్రము చేర్చుకొనుచు పాడుకొనవలెను.

అనుపల్లవి వలె పాడుకొనవలసినదగు చరణమునందలి సాహిత్యభాగమున సంగతులుండినచో, మొదటి సంగతియో లేక చివరి సంగతియో మాత్రమే వ్రాసియున్నాము. అనుపల్లవి యందు గల తక్కిన సంగతులలో కూడా ఆ సాహిత్యమును నప్పించుకొని పాడుకొనవచ్చును.

పదములయందు రెండుమూడు చరణములు ఉన్నను, ఒక్క చరణమునకు మాత్రమే స్వరము వ్రాసియున్నాము. తక్కిన చరణములను ఆ స్వరమునందు నప్పించుకొని పాడుకొనవచ్చును.

పదములను పాడునప్పుడు అనుపల్లవితో ప్రారంభించి, పల్లవిని, చరణమును పాడుకొనుటయు, అనుపల్లవి యందుగల చివరిసంగతితో ప్రారంభించి మొదటి సంగతికి వచ్చి పల్లవిని ఎత్తుటయు సంప్రదాయముగా నున్నది.

క్రియకు నాలుగు, ఎనిమిది, అక్షరముల కాలము పలుకుటకు వీలగునంత విలంబ కాలమున పదములు పాడుట వాడుక. సాధారణముగా త్రిపుట తాళమునగల లఘువునందలి క్రియకు

వచ్చు ఆరు అక్షరములు మూడు మూడుగా విరుగుటయు, ఆ విరిగిన మూడు అక్షరములు పై కాలమున ఆరు అక్షరములగుటయు, పదములయందు కనబడు ప్రత్యేకత.

ముఖ్యముగా త్రిపుటతాళమునందును సకృత్తుగా ఆది, ఝంప, త్రిశ్రఏక తాళము లందును పదములు గలవు. మొదటి ఆవృత్తమునందు రెండు క్రియలు వదలి ఎత్తుగడ అయినచో, రెండవ ఆవృత్తము సమమునుండి ప్రారంభమగుచుండును.

రాగము నందలి గమకవరికాదులను, వాక్యముల యందలి అర్థభావములను, మనసు నందుచుకొని, కాలప్రమాణమును దృష్టియందుంచుకొని, పదములను పాడుకొని ఆనందించ వలెను.

ఇందుగల రాగవివరణములలో కాంభోజి, శ్రీ రాగములకు ఆరోహణావరోహణములు వ్రాయలేదు. అవి :

కాంభోజి — ఆ : స రి గ మ ప ద స అ : స ని ద ప మ గ రి స

శ్రీరాగము — ఆ : స రి మ ప ని స అ : స ని ప మ రి గ రి స.

ఇతర విషయములు ఆయా రాగముల వివరణములయందు గమనించవచ్చును.

125 వ పుటయందుగల సౌరాష్ట్రరాగమునకు వ్రాసిన వివరణమునందు ఇది 16 వ మేళమగు చక్రవాకము జన్యమని పొరపాటున వ్రాయుట జరిగినది. కైశికి నిషాదమును భాషాంగ స్వరముగా గ్రహించి, ఈ రాగమును 17 వ మేళమగు సూర్యకాంతమునకు జన్యమని గుర్తించ వలెను.

137 వ పుటయందుగల సింధూరతిలక రాగమునకు వ్రాసిన వివరణమునందు ఇది 17 వ మేళమగు సూర్యకాంతమునకు జన్యమని పొరపాటున వ్రాయుట జరిగినది. 11 వ మేళమగు కోకిలప్రియ జన్యముగా దీనిని గుర్తించవలెను.

381 వ పుటయందుగల నీలాంబరి రాగ వివరణమునందు స ని ధ నిసా _ స రి గా సాం అను ప్రయోగములు తప్ప మంద్ర తార స్థాయిలయందు ఎక్కువ సంచారములు లేవనుటకు బదులుగా 'ఎక్కువ సంచారములు కలిగినది' అని పొరపాటున వ్రాయబడినది.

క్షేత్రయ్య పదములు

అవతారిక :

ఈ పదమునందలి నాయిక స్వీయప్రౌఢ ధీర జ్యేష్ఠ. ఈమె తన నాయకుని కొంటె చేష్టలు, తానెట్లు మందలించినదిచెప్పి నాయకుని కొంటెతనమునకు ఆనందించుచున్నది.

ఈ తోడిరాగము ప్రాచీనము, రక్తి రాగము. ఇది దేశీయరాగమని వెంకటమఖి చెప్పియున్నారు. ఇప్పుడు వాడుకలోవున్న రాగ స్వరూపమును గమనించి చూచిన ఇది దేశీయ రాగమనుటకు ఏవిధమయిన అవకాశమును కానరాదు. బహుశః క్షేత్రజ్ఞులకు పూర్వమే ఈ రాగము తన దేశీయ లక్షణములను వదలి కర్నాటక గమకములను పూర్తిగా సంతరించుకొని కర్నాటక రాగములలో ఒక ప్రత్యేక స్థానమును సంపాదించుకొన్నదేమో అని తోచుచున్నది. ఈ రాగములో క్షేత్రజ్ఞులు ఎన్నో పదములు పాడుకొన్నారు. ఒక్కొక్కపదమునందు ప్రత్యేకమైన కొన్ని ప్రయోగములు అమర్చి, రక్తి సంచారములకు ఈ రాగము సముద్రము వంటిదని నిరూపించినారు. ఈ రాగము సంపూర్ణ సంపూర్ణము. ఇప్పుడున్న 72 మేళములలో ఇది ఎనిమిదవది.

రాగం - తోడి - త్రిపుటతాళం

ప : ఇన్నాళ్ళవలె గాదమ్మా ! - మువ్వగోపాలుడెన్నెన్నో నేర్చినాడమ్మా ?

అ. ప : నన్ను కన్నులు మూసి - నాచెంతనుండిన
నన్నుతాంగి మోవి - చాలా చప్పరించెనే ! ॥ ఇన్నాళ్ళ ॥

చ : చలువ చప్పరముతో - సవతినేనుండగ
బలిమి నాడు - కొంగు బట్టుక చాటున
పలుమారు తొడలపై - గిలిగింతలిడగానే
తెలిసి నేనడిగితే - కిలకిల నవ్వెనే! ॥ ఇన్నాళ్ళ ॥

2. మిసమిసలాడునా - నొసలిపై తిలకము
పొసగదిద్దుచువాడు - పొందుగ అలదాని
కుసుమాస్త్రగృహముపై - కొసరి చే వేయగానే
కసరి నేనడిగితే - గారడమాడెనే ! ॥ ఇన్నాళ్ళు ॥

3. పదరక మువ్వగో - పాలుడు నను గూడి
మదిరాక్షిరో ! - దానిమమత తెచ్చుకొనెనే
కొదమ గుబ్బలపైని - కోకటు దొలగింప
కదసి నేనడిగితే - తుదనన్ను గూడెనే !

ప: .... సా । రి మగ । మగమా ॥ మా . నిపా పదప । పాదప । దని సరి ॥
.... ఇ । న్నా . . । . . ళ్ళు ॥ వ . . . లే . . । గా . . । ద . . . ॥

సా . ప పా । దని సరి । సా . . ॥ సని నిదపా । పపమగ । గా . . ॥
మ్మా . . ము । వ్వ . . . । గో . . ॥ పా . . . . । లు . . । డు . . ॥

.... గమ । నిదపద । మప పా - మ ॥ గమా మదపమ । దమగరి । రిసరి ని ॥
.... ఎ - । న్నె . . । న్నో . . . ॥ నే . ర్చి . . . । నా . . . । డ . . . ॥

2. సా . . సరి । రి మగా । మగమా ॥ మా . నిపా పా . దపా । పాదప । దనిసరి ॥
మ్మా . . ఇ . । న్నా . . । . . ళ్ళు ॥ వ . . లె . . . । గా . . । ద . . . ॥

ని సా . పా । దనిసరి । సారిని ॥ దనిసా రిసనిద । పాదని దపమా । పా . గమా ॥
మ్మా . ము । వ్వ . . . । గో . . ॥ పా . . . . . . । లు . . . . . । డు - . . ॥

.... గమ । దనిసరి । రినిదమ ॥ గమా మదపమ । మదమా గరి । రిస సరిని ॥
.... ఎ . । న్నె . . । న్నో . . ॥ నే . ర్చి . . . । నా . . . . । డ . . . ॥

3. సా . . సరి । రి మగా । మగమా ॥ మా - నిపా పా . దపా । పాదప । దనిసరి ॥
మ్మా . . ఇ . । న్నా . . । . . ళ్ళు ॥ వ _ . . లె - . . । గా . . । ద . . . ॥

సా . . దా । గ రి రి ని । ని దదమ ॥ మ గ మా మ ద ప మ । మ ప మా మ గ రీ । సారిన్ని ॥
మ్మా . . ము । వ్వ . . . । గో . . . ॥ పా . . . . . . । లు . . . . . । డు . . ॥

సా . . గ మ । దా . ని సా రి గ । రి ని ద మ ॥ సా రి ని దా మా । మ ద పా మ ప మా ।
. . . . ఎ . । న్నె . . . . . । నో్న . . . ॥ నే . . ర్చి . । నా . . . . . ।

మ గ రి రి న్ని ॥ సా . . . . । . . . . । . . . . ॥
డ . . . . ॥ మ్మా . . . . । . . . . । . . . . ॥

అ. ప: . . . . రి స । ని ద దా । పా ప ద నీ ॥ ద ప మా పా గ । మా ని ప । ప ద పా ప ద పా ॥
. . . . న . । న్ను . . । క . . . ॥ న్ను . లు . । మూ . । సి . . . . . ॥

దా . . ద ని । సా . . । సా . . ॥ రి స ని దా . । దా స ని । సా . . ॥
. . . . నా . । చెం . . । త . . ॥ నుః . . . . । డి . . । న . . ॥

. . . . ద ప । దా . . । గా . . ॥ గ రి రో . . । సా రి ని । సా . . ॥
. . . . స . । న్ను . . । తాం . . ॥ గి . . . . । మో . . । వి . . ॥

. . . . ద ని । సా . . । సా రి ని ॥ ద ప ద ని ప ద । మ ప గ మ । ద ప ప మ ॥ గరిసన్ని
. . . . చా . । లా . . । . . . ॥ చ . . ప్ప . . । రిం . . . । చె . . . ॥ నే . . . ఇన్నాళ్ళ ॥

చ ॥ . . . . ప ద । పా . . ॥ పా . . ॥ పా ద ని ద ప మా । పా పా . గ । మా . . ॥
. . . . చ లు । వ . . । చ . . ॥ ప్ప . . ర . . । ము . . . । లో . . ॥

. . . . గ మ । ని ని దా । ప ద పా ॥ ద ని సా రి స ని ద । దా స ని । సా . . ॥
. . . . స వ । తి . . । నే . . ॥ నుం . . . . . . । డ . . । గ . . ॥

. . . . ద ని । సా . . । సా . . ॥ రి స ని ద నీ । ని స ని ప । దా . . ॥
. . . . బ లి । మి . . । నా . . ॥ దు . . . . । కొం . . . । గు . . ॥

. . . . గ మ । నీ . స । ని ద ద మ ॥ మా మ ద ద మ మ గ । గ రి రీ । సా . . ॥
. . . . బ . । ట్టు . . । క . . . ॥ చా . . . . . . । టు . . । న . . ॥

సా . . రి స । ని ద దా । ని ద ప మ ॥ పా గ మా . । ని ని పా । దా . . ॥

. . . . ప లు । మా . . । రు . . . ॥ తో . డ . । ల . . । పై . . ॥

దా . . ప ద । ద స నీ । సా . . ॥ రి స ని ద దా । దా స ని । సా . . ॥

. . . . గి లి । గిం . . । త . . ॥ లి . . డ . । గా . . । నే . . ॥

. . . . ద ప । దా . . । ద గా రి ॥ రి సా సా ని । రి స ని ద । దా . . ॥

. . . . తె లి । సి . . । నే . . ॥ న . డి . । గి . . . । తే . . ॥

దా . . ద ని । సా రి స । స ని రి స ॥ స ని ప ద ప మ । ప మ గ రి । రి స సా ॥ సా రి ని

. . . . కి ల । కి . . । ల . . . ॥ న . . . . . । వ్వే . . . । నే . . ॥ . . .

॥ ఇనాళ్ళ ॥

అవతారిక :

నాయిక పరకీయ. తన రూప సౌందర్యాతిశయమునకు గర్వించి స్వామిని పదుగురి ఎదుట మాటలతో అవమానించి దూరముచేసుకొన్నది. ఈమె దుడుకుతనమును చెలి తెలిసికొని 'ఏమని దూరితివే' అని మందలించుచున్నది. ఈ పదమునందలి రాగ సంచారములు సర్వాంగ సుందరముగా అభ్యసించినవారికి తోడి రాగము కరతలామలకమగు ననుటలో సందేహములేదు.

రాగం - తోడి - ఆదితాళం

ప : ఏమని దూరితివే ? కోమలీ ! నీ కోపము - కొల్లపోవద్దా ?

అ. ప : మోముజూడక యిట్లు - మువ్వగోపాలుని
నామాలిమెంచక - నలుగురిలో ॥ ఏమని ॥

చ : పిలువకవచ్చునో పెద్దమాటాడునో
చెలిమి కాదనునో - చేకొంచమెరుగునో
అలుకసేయనేర్చునో - అందిందుబోవునో
పలుమారందరిలో - పడుచుతనముమాని ॥ ఏమని ॥

2. మంచిమాటాడడో - మన్నన చేయడో
పంచనపరుడో - వచ్చిలాలించడో
ఇంచుకచిత్తమీడో - యెమ్మెలవాడో
అంచయాన ! యిటుల - ననవచ్చు ననరాదనక నీ ॥ వేమని ॥

3. నిను గూడ డాయెనో - నీయానమీరెనో
కినిసిరానసెనో - కేరడము లాడెనో ?
మనసు రాదనెనో నీ మాట - జవదాటెనో
మొనసి కోపమోర్వక - మువ్వగోపాలుని నీ ॥ వేమని ॥

ప: ... సా రి సా । ని స రి స ని స రి స । స ని ధా ధా స ని ॥
... ఏ మ ని । దూ... .... । రి . . తి . . ॥

సా -(1) సా రి గా । మా ప ద ని ద । ప ద ద ప ద మ ॥
వే- కో మ లీ । నీ కో . . . । . ప ము . . . ॥

ప గ మ గ మా మ గ మా ప ద ప ద । మ ప పా । ద ని ద మ గ రి రి ॥
. . . . . కో - ల్ల పో . . . । వ . . । ద్దా . . . . . . ॥

స రి ని
నీ . . వేమని దూరితివే ॥

2\. ... సా రి గా । మా ప ద ని ద । ప ద ద ప ద మ ॥
... కో మ లి । నీ కో . . . । . ప ము . . . ॥

ప గ మ గ మా ప గ మా ప ద నీ । ద మ ద ని స । - ని ద పా ॥
. . . . . కో - ల్ల పో . . । . . వ . . । - . . ద్దా ॥

3\. ద ని ద మ గ రి సా రి గా । మా ప ద ని ద । ప ద ద ప ద మ ॥
ఓ . . . . . కో మ లి । నీ కో . . . । - ప ము . . ॥

ప గ మ గ మా మ గ మా ప ద నీ । ద ని సా రి స రి గ । - రి స ని ద మ ద ని ॥
. . . . . కో - ల్ల పో . . । . . . వ . . . । - - ద్దా . . . . . ॥

4\. రి ని ద మ గ రి సా రి గా । మా ప ద ని ద । ప ద ద ప ద మ ॥
ఓ . . . . . కో మ లి । నీ కో . . . । . ప ము . . . ॥

ప గ మ గ మా మ గ మా మ గ మ ద । ద మ ద ని ని ద ని స । స ని స రి గ రి ని ద ॥
. . . . . కో . ల్ల పో . . . । . . . . వ . . . । . . . . ద్దా . . . ॥

మ గ రి స రి ని
నీ . . . . . వేమని దూరితివే ॥

అ ప: ...గా మ దా। దా స ని సా। స ని ద ని స రి నీ।
... మోముజూ। డ . . క ।యి. . . . . . ॥

సా - ప దా ని స। రి స స ని దా। ని స ని ద॥
ట్లు - ము వ్వ గో .। . .పా. . । . . లు . ॥

2. ని స ని ద ప మ పా. గ మ ని ని పా। ద స నీ సా। స ని దా ద స నీ॥
ని. . . . . మో. . ము జూ. . ।డ . . క ।యి. . . . . ॥

సా - ప దా ద ని స రి। గా గ రి రి ప మ। గ రి రీ సా॥
ట్లు - ము వ్వ గో . . .। . పా. . . . । . . . లు ॥

3. ని స ని ద ప మ పా . గ మ ని ని పా। ద స నీ సా। స ని దా ద స నీ॥
ని. . . . . మో. . ము జూ. . ।డ . . క ।యి. . . , ॥

సా .ప దా గా। గ రి రి గ మ ద మ మ। గ రి స రి ని ని ద మ॥
ట్లు . మువ్వ గో। . . . . పా. . . । . . లు. . . . . ॥

గ మ ప ద ని స ద ప దా గా గ రి రీ। సా. .।సా. . ॥
ని . . . . . నా. మా. లి . . ॥ మొ. . । చ . . ॥

స ని దా దా స ని సా _ప। ద ని స రి స ని ద ని। సా ని ద పా ॥ ప మ గ రి స ని
క . . . . - . । న - లు _ గు. . . । . రి . . ॥ లో . . . . .

॥ ఏమని ॥

చ: ... పదనిదపా। మపదప మప। పపమగ గా॥
... పి-లువక। వ. . . . . । చ్చు. . నో॥

గా-మగమా పదపద। మపా-। పాపధనిద॥
. -పె-ద్ద మా. . । టా. -। డు. . . . ॥

నిద పమగమ మదమ దాదని। సా సా రిగ। రిసా-రిసనిప॥
నో. . . . . చెలిమికా. . । . ద. . । ను. -నో. . . ॥

దా దమగా మా నిద। మా దపమగ। సరిసా॥
. . . చే కొం చ-। మెరు. . . । . గునో॥

సా. దప పా. గమా। నినిపా దా। దా సని సా రిని॥
. -అ. లు. . క। నే. . య। నే. ర్చు. . ॥

సా. సని ని గా. గరిరిగ। మా ధమ మగరీ। సారిని సా॥
నో. అం దిం. . డు. . . । బో. . . . . । వు. . నో॥

సా. దపద దనిసా। రిస సనిదా। పా ద సనిదా॥
. . పలు. మా. . । . . రం. . । ద. . రి-. ॥

పదనీ. దద గా గరిరీ। సా సనిదా। పదనిస రిసనిద॥
లో. . . . పడుచు. . । తన. . । ము. . . మా. . . ॥

పమ గరిసని
ని. . . . . ఏమని॥

అవతారిక :

ఈమె దివ్యా దివ్య, పరకీయ. నాయకుని విచ్చలవిడితనమును తెలిసియు ఆతని గుట్టు బయల్పడనీయక కాపాడుచున్న తన మంచితనమును నాయకుడు గుర్తించి లాలించుటలేదని చెలికత్తెతో చెప్పుకొని వాపోవుచున్నది.

రాగం _తోడి - త్రిపుటతాళం

ప : ఏమంటినమ్మా ? నాసామి - నేమంటినమ్మా

అ. ప : కోమలాంగిరో ! మువ్వ - గోపాల సామిని నే ॥ నేమంటి ॥

చ. వామాక్షి నా సరి - వారు నవ్వేరని
వేమారు మాటాడ _ వెరచి నేనుండగ
నా మనసింతైన - నాథుడు తెలియక
ఆమందయానతో - ఆడుకొన్నాడట ! ॥ ఏమంటి ॥

2. బలిమి వానిగుట్టు - బయలుదేరనియ్య
నలివేణి తగవుగా - దని నేనుండగ
చెలువుడు నామేలు - తెలిసి తెలియలేక
కలికితో పలుమారు - గసరు కొన్నారట ! ॥ ఏమంటి ॥

3. ముచ్చట తీర మా - మువ్వ గోపాలుడు
పచ్చవిల్తునికేళి - బరగ నన్నుగూడి
విచ్చలవిడి దాని - యిచ్చకములకేమో
గచ్చులాడితో నెంతో - నొచ్చుకొన్నాడట ॥ ఏమంటి ॥

ప: . . . . రి । సా . . । సా . . ॥ సా . . . . । సా . . । . . . . ॥

. . . . ఏ । మం . . । టి . . ॥ నం . . . . । మ్మా . . । . . . . ॥

. . . . రి । సా . . । . . . . ॥

. . . . నా । సా . . । . . . . ॥

2. రిసరినిసరి । రి గగా । గరిరి ॥ సా . . . . । సా . . । సా . . ॥

మి . . . నే . । మం . . । టి . . ॥ నం . . . . । మ్మా . . । . . . . ।

. . . . రి । సా . . . । రిగరిస ॥

. . . . నా । సా . . . । . . . . . ॥

3. రిగరినిసరి । గా . . । మా . . ॥ మదగగరిని । సా . . । సా . . ॥

మి . . . నే . । మం . . । టి . . ॥ న . - . . . । మ్మా . । . . . ॥

. . . . రి । సా . . । రిగరిస ॥

. . . . నా । సా . . । . . . . ॥

4. నిసధనిసరి । గా మా । దానిసనిద ॥ మదగగరిని । సా . . । . . . . ॥

మి . . . నే . । మం . । టి . . . . ॥ స . . . . । మ్మా . . । . . . . ॥

. . . . రి । సారిగ । సరినిస ॥

. . . . నా । సా . . । . . . . . ॥

5. నిధనీసరి । గమదని । సరినీదమ ॥ పదనీదమగరి । సా . . । . . . . ॥

మి . . నే . । మం . . . । టి . . . . ॥ నం . . . . . । మ్మా . . । . . . . ॥

. . . రి । సాసరి । గా మా ॥

. నా । సా . . । . . . . ॥

6. దా మా పా । ద ని స రి గా । స రి ని ద ని ॥ స రి ని ద మ గ రి । సా . . । . . . . ॥
మి . . నే । మం . . . . । టి . . . ॥ న . . . . . . । మ్మా . . । . . . . ॥
. . . . రి । సా స రి । గా మా ॥
. . . . నా । సా . . । . . . . ॥

7. ద ద మా దా । గా గ రి రి । రి ని ద ని ॥ ద ని సా స రి ని ద మ । గ రి సా । . . . . ॥
మి . . . నే । మం . . . । టి . . . ॥ న . . . . । మ్మా . . । . . . ॥
. . . . దా । పా . ద ని । ద మ గ రి ॥ స రి నీ ధ ని
. . . . నా । సా . . . । . . . . ॥ మి . . . . ॥ నేమంటినమ్మా ॥

అ. ప: . . . . స రి । గా . . । మా . . ॥ పా ద ని దా । ద స ని । సా . . ॥
. . . కో . । మ . . । లాం . . ॥ గి . రో . । ము . . । వ్వ . . ॥
రి స ని ద ప ద । ని స రి గ । గ రి రి ॥ స రి ని ద మ గ మ । ప ద మా గ రి । స రి నీ ధ ని ॥
. . . . గో . । పా . . . । ల . . . ॥ సా . . . . . . । మి . . . . । ని . . . . ॥
రి సా ని సా । రి గా రి । రి సా ॥ సా . . . . । సా . . । . . . . ॥
నే . . నే । మం . . । టి . ॥ న . . . . । మ్మా . . । . . . . ॥

2. . . . . స రి । రి మ గా । మా . . ॥ ప ద ని ద ప మ । ద ప ద ని । సా . . ॥
. . . . కో . । మ . . . । లాం . . ॥ గి . . రో . . । ము . . . । వ్వ . . ॥
రి స ని ద ప ద । ని స రి గ । రి ని ద మ ॥ సా స రి ని ద మ । ప ద మా గ రి । స రి నీ ధ ని ॥
. . . . గో . । పా . . । ల . . . । సా . . . . . . । మి . . . । ని . . . . ॥
రి సా ని
నే . . నేమంటినమ్మా ॥

చ: .... పద । పా .. । పా .. ॥ మా మపదపమా । మాపా । పపమగ ॥
....వా. । మా.. । తి... ॥ నా ...... । స.. । రి... ॥

గా..గమ । నీనిద । దాదమ ॥ దా నిసనీనిద । పదనిద । నిదపమ ॥
....వా. । రు.. । న.. ॥ వ్వే...... । ర... । ని... ॥

పగమానీ । నిదదమ । మగగరి ॥ రిసా.. । రిసనిధ । ధా.. ॥
....వే । మా... । రు... ॥ మా.. । టా... । డ.. ॥

నిధపమపధ । ధసనీ । సా.. ॥ సరిగా.. । మా పాదపమా । పా.. ॥
....వెర । చి.. । నే.. ॥ నుం.... । డ..... । గ.. ॥

....దా । దా.. । దా.. ॥ దా నిసనిదదమ । మాదపమా । పా. గమా ॥
....నా । మ.. । న.. ॥ సిం...... । తై... । న... ॥

గా..గమ । నీ.. । నిదదప ॥ పదనిసరిగ । గరిరీ । సా.. ॥
...నా. । ధు.. । డు... ॥ తె.లి... । య.. । క.. ॥

1. ....సరి । గా.. । మా.. ॥ మధమమగరి । రిసరిని । సా.. ॥
....ఆ. । మం.. । ద.. ॥ యా.. న.. । తో..... । ..... ॥

సాపాపద । నిసరిగ । గరిరీ ॥ సా సరినీదమ । పాదనిపదమా । పమగరి ॥
..ఆ. । డు... । కొ.. ॥ న్నా..... । డ..... । ట... ॥

2. రిసానిసరి । గా.. । మా.. ॥ పాధని పాపధ మగ । గరిరీ । సా.. ॥
....ఆ. । మం.. । ద.. ॥ యా... న... । తో.. । ... ॥

సాపాపద । గారీ । నీదా ॥ సా సరినీదమ । దమగరి । రిసరిని ॥
..ఆ. । డు. । కొ. ॥ న్నా...... । డ... । ట... ॥

సా. ని
... ఏమంటినమ్మా ॥

అవతారిక ;

పరకీయ, విరహోత్కంఠిత అయిన ఈమె తన స్వామిని స్వాభిమానమును సహితము వదలి ఏలుకొమ్మని ప్రార్థించుచున్నది.

రాగం - తోడి - త్రిపుటతాళం

ప : మ్రొక్కెర ! చలమేల ? - మువ్వగోపాలుఁడా !

అ. ప. అక్కరతో నీ కౌగిట - అలము కోరాయీవేళ ॥ మ్రొక్కెర ॥

చ. ఆరుదుగాదా ? నీ మేలు - అలిగేది యీపాటిచాలును
సరసమాడే నెమ్మెలు - చాడి వింటివి గాబోలు ॥ మ్రొక్కెర ॥

2. మారుడేసే పూవుదూపు - మనవాయింతైనరాపు
కోరియున్నాను నీ ప్రాపు - కోపమై తె యెంత సేపు ॥ మ్రొక్కెర ॥

3. నన్ను ఏలితివి చాల - ననవిల్తు కేళీదేల
మొన్నటి చలమిక నేల - మువ్వగోపాల యీవేళ ॥ మ్రొక్కెర ॥

ప : .... పా । ప ప మ గ । మా . . ॥ . . . . ప ద । ని ని పా । దా . . ॥
. . . . మ్రొ । క్కె . . . । ర . . ॥ . . . . చ ల । మే - . । ల . . ॥
. . . . ద ని । సా . . । సా . . ॥ సా ని రి స ని । ని ద ని స । ని ద ప మ ॥
. . . . ము . । వ్వ . . । గో . . ॥ పా . . . . । లు . . . । డ . . . ॥

2. పగమా పా । ప పమగ । మా . . ॥ . . . . ప ద । నినిపా । దా . . ॥
. . . . మ్రొ । క్కే . . . । ర . . ॥ . . . . చల । మే . . . । ల . . ॥
. . . . దని । సా . . । సా . ని ॥ దని సా రీ సనిద । పదనిస । నిదనిద ॥
. . . ము . । వ్వ . . । గో . . ॥ పా . . . . . . । లు . . . । డ . . . ॥

3. పమగమ పా । ప పమగ । మా . . ॥ . . . . పద । నినిపా । దా . . ॥
. . . . మ్రొ । క్కే . . . । ర . . ॥ . . . . చల । మే . . । ల . . ॥
. . . . దా । గా రీ । ని సా . ॥ పదనిసా . । నిసరీస దనిసని । దపపమ ॥
. . . . ము । వ్వ . । గో . . ॥ పా . . . . । లు . . . . । డ . . . ॥

పగమా
. . . . మ్రొక్కెర ॥

అ. ప: . . . . రీ స । ని ద ని స । ని దా ప ॥ పా మ ద పా । ప ప మ గ । మా ని ప ॥
. . . . అ . । క్క . . . । ర . . ॥ తో . నీ . . । కా . . । గి . . ॥
ద ప దా ద ని । సా . . । సా . . ॥ సా ని రీ స ని । నీ దా । పా ద ప ॥
ట . . . న ల । ము . . । కో . . ॥ రా . యీ . . । వే . । శ . . ॥

2. దా నీ స రీ । నీసరీసని । దానిసనిద ॥ పా ద నీ ద । పా మ ద । ప ప మ గ ॥
. . అ . । క్క . . . । ర . . . . ॥ తో . నీ . । కా . . । గి . . . ॥
మా ద ప దా ద ని । సా . . । సా . . ॥ స రీ గ ని స రీ । ద ని సా । ప ద ని స ॥
ట . . . న ల । ము . . । కో . . ॥ రా . . యీ . । వే . . । శ . . . ॥

3. ని ద నీ స రీ । నీ స రీ స ని । దా ని స నిద ॥ పా ద నీ ద । పా మ ద । ప ప మ గ ॥
. . . అ . । క్క . . . . । ర . . . . ॥ తో . నీ . । కా . . । గి . . . ॥

మా . . ప ద । ని స రి గ । స రి ని స ॥ దా ని సా ని । ద ని స రి । స ని ద ప ॥
ట . . న ల । ము . . . । కో . . . ॥ రా . యీ . । వే . . . । ళ . . . ॥

4. దా నీ సా । రి గ స రి । ని స ద ని ॥ ని ద ని రి స నీ ద । ప ద ని స । ని ద ప మ ॥
. . అ । క్క . . . । ర . . . ॥ తో . . నీ . . . । కా . . . । గి . . . ॥
ప గ మా ప ద । ని స రి గ । రీ సా ॥ స రి గ ని స రి । ద ని సా । ప ద ని స ॥
